ASSOCHAM IN THE NEWS

**SAKSHI (Hyderabad)** **January 31, 2015**

# చిన్న పరిశ్రమలకు వర్చువల్ హెల్ప్ డెస్క్

**ఆసోచామ్‌తో ఒప్పందం కుదుర్చుకున్న ఐసీఏఐ**

**హైదరాబాద్, బిజినెస్ బ్యూరో:** చిన్న మధ్యస్థాయి కంపెనీలు, సంస్థలకు అవసరమైన సేవలను అందించడానికి వర్చువల్ హెల్ప్ డెస్క్ అందుబాటులోకి వచ్చింది. అసోచామ్‌తో కలిసి ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) ఎస్ఎంఈ వర్చువల్ హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేశాయి. దీనికి సంబంధించి ఇరు సంస్థలు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశాయి. హెల్ప్‌డెస్క్ ద్వారా సహాయం కోరిన వారికి తమ సభ్యులు ఉచితంగా సేవలను అందిస్తారని ఐసీఏఐ ప్రెసిడెంట్ ఎ.ఎస్.దుర్గా ప్రసాద్ తెలిపారు. బ్యాంకు రుణం పొందడం దగ్గర నుంచి, నిర్వహణ వ్యయం తగ్గించుకొని లాభాల్లోకి రావడం, ట్యాక్సేషన్, ఎగుమతులకు అనుమతులు పొందడం వంటి సేవలను అందించనున్నట్లు తెలిపారు. దేశంలో 4.6 కోట్లకు పైగా ఎంఎస్ఎంఈలు ఉన్నాయని, ఇందులో కనీసం 3 కోట్ల సంస్థలను ఈ వేదిక పరిధిలోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు అసోచామ్ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.ఎస్.రావత్ తెలిపారు. ఈ సంస్థల్లో పనిచేసే కార్మికులకు శిక్షణ ఇవ్వడానికి రాష్ట్ర, జాతీయ సంస్థలతో ఒప్పందం కుదుర్చుకోనున్నట్లు తెలిపారు.